## జనాభా లెక్కల
# స్వీయ గణనకు అవకాశం

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):



జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26నుంచి మే 10వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు జిల్లా ప్రధాన జనగణన అధికారి లక్ష్మీ నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలే తమ వివరాలను సొంతంగా సంబంధిత వెబ్సైట్లో నమోదు చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకుని సులభంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్ఎల్ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చ ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలనీ వచ్చిన ఓటిపి ఎంటర్ చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం/గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తర్వాత తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తరువాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

### దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనాన్ని
# కురుమ విద్యార్థులకు ఇవ్వాలి






- తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్-2 డిమాండ్

సంగారెడ్డి,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):

సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్2 పర్యటన సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమ విద్యార్థుల అభ్యున్నతి కోసం 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవ భవనాన్ని కురుమ విద్యార్థులకు కేటాయించకుండా, ప్రైవేట్ సంస్థ అయిన నారాయణ స్కూల్స్కు లీజుకు ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఎగ్గా మల్లేశం, క్యామా మల్లేశం, ఎమ్మెల్యే బీర్ల ఐలన్నపై విమర్శలు గుప్పించారు. కురుమ విద్యార్థుల కోసం నిర్మించిన భవనాన్ని ప్రైవేట్ సంస్థకు అప్పగించే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, కురుమ సంఘం ఎన్నికల ప్రక్రియలో గ్రామ, మండల స్థాయిలో సభ్యత్వ నమోదు పుస్తకాలు అందించకుండా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కురుమ సమాజాన్ని మోసం చేసే కుట్రగా అభివర్ణించారు.ఎగ్గా మల్లేశం, క్యామా మల్లేశం, బీర్ల ఐలన్న చేస్తున్న అవినీతి, అక్రమాలు, మోసాలపై కురుమ కులస్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్యానెల్2 రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపట్టినట్లు తెలిపారు. ప్యానెల్2 తరఫున రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థిగా దొడ్డి శ్రీనాథ్ కురుమ, ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా కారికే సత్యనారాయణ కురుమ, ఉపాధ్యక్ష అభ్యర్థిగా మాదారం కృష్ణ కురుమ, హైదరాబాద్ అధ్యక్ష అభ్యర్థిగా చిల్లంపల్లి సురేష్ కురుమ, యువత అధ్యక్ష అభ్యర్థిగా ఆడికె సంతోష్కురుమ పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గొర్రెల కాపరుల అధ్యక్షుడు బాధంపేట మల్లేశం కురుమ, వెత్తూరి మల్లేశం కురుమ, రవీందర్ కురుమ, సతీష్ కురుమతో పాటు సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాలేశ్వరంపై కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

వట్టిపల్లి ,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :

మండల కేంద్రమైన వట్టిపల్లిలో ఈరోజు కాలేశ్వరం పై కోటి తీర్పు నే పద్యంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు వట్టిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ వరం కమిటీ అధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు పై కమిషన్ ఇచ్చిన తీర్పు చెల్లదని కోర్టు తెప్పడంతో కెసిఆర్ పై చేసిన ఆరోపణలన్నీ అవాస్తమాన్ని తేలింది ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ఇచ్చిన హామీలపై దృష్టి పెడితే మంచిది అని ఆయన అన్నారు అలాగే ఈ మండల్ లో హాస్టల్ బిల్డింగులు గాని సిసి రోడ్లు ఏ పని చేసిన నాణ్యత ఉంటలేదని ఆయన ఆరోపించారు అదేవిధంగా గత ప్రభుత్వంలో పనులు చేసిన నిధులు ఇవ్వడం లేదని మాజీ సర్పంచులు ఆరోపించారు సమావేశ అనంతరం స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని అన్నారు మేము గతంలో కరోనా టైం లో కూడా సర్పంచులు అందరం కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలకు అందుబాటులో ఉండి వరకు చేశాము అయినా మా బిల్లులు ఇప్పటి ప్రభుత్వం ఇవ్వటానికి ముందుకు రావడం లేదు ఇది మంచి పద్ధతి కాదు బిల్లులు వెంటనే చెల్లించాలని వట్టిపల్లి మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ నాయకులు బసవరాజ్ నర్సింలు శ్రీను వీరారెడ్డి బుద్ధి రెడ్డి దీప్లా నాయక్ శేఖర్ ప్రభు అనిల్ చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్, నగర్ ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) :



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, మైనారిటీ, వెనుకబడిన తరగతుల యువతకు ప్రభుత్వం నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా మూడు నెలల పాటు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతి యువకులు గృహ నిర్మాణం, ఎలక్ట్రికల్ వైరింగ్, ప్లంబింగ్, వెల్డింగ్, టైలరింగ్, భూమి సర్వే, లాంటి వివిధ ట్రేడ్లలో ఉచిత నైపుణ్య శిక్షణను పొంది స్వయం ఉపాధి అవకాశాలనే కాకుండా, వివిధ కంపెనీలలో మంచి ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చని అన్నారు. ఈ నైపుణ్య అభివృద్ధి శిక్షణ ప్రవేశాల కొరకు ప్రతి సంవత్సరం, జిల్లా యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ సంక్షేమ శాఖల వారు పత్రికల ద్వారా నోటిఫికేషన్ విడుదల చేస్తారని, దానికి అనుగుణంగా అర్హులైన నిరుద్యోగ యువతి యువకులు ఉచిత నైపుణ్య శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహాయ సంచాలకులు శివ శంకర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 202526 లో జిల్లాలో 800 మంది నిరుద్యోగ యువతి యువకులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించామని, వారిలో 200 మంది ప్లేస్మెంట్ ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించామని ఆయన అన్నారు. నైపుణ్య అభివృద్ధి శిక్షణ పొందగోరు వారు 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గలవారై, కనీసం 5వ తరగతి నుండి డిగ్రీ చదివిన వారు ఎవరైనా నిరుద్యోగ యువతి, యువకులు అర్హులని అన్నారు. జిల్లాలో బోయేపల్లి గేటు వద్ద ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ యూత్ శిక్షణ కేంద్రం లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, అత్యాధునిక ల్యాబులు, పరికరాలు ఉన్నాయని అన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, తద్వారా స్వయం ఉపాధి పొంది మంచి జీవనోపాధి సాధించవచ్చని అన్నారు.కార్యక్రమంలో ఎన్ ఎ సి ద్వారా ఉపాధి నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సర్టిఫికెట్లలను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి సునీత, జిల్లా బి.సి.సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

- తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి

సంగారెడ్డి,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):



సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా, కే. మల్లయ్య గారి నివాస ప్రాంతంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే షెడ్ నిర్మించి, ట్రేడ్ లైసెన్స్ పొందకుండా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.అంతేకాకుండా, సుమారు ఐదు మీటర్ల ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, "ప్రభుత్వం మాదే" అంటూ వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఈ స్థలంలో అధిక అద్దెలు, లక్షల రూపాయల అడ్వాన్సులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ నిర్మాణం, అనధికారిక వాణిజ్య కార్యకలాపాలపై తక్షణమే విచారణ జరిపి, సంబంధిత మీటర్లను రద్దు చేయాలని స్థానికులు ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా స్థలాలను కాపాడేందుకు అధికారులు వెంటనే స్పందించి, తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల గోల్మాల్?

- పనులు చేయకుండానే బిల్లుల క్లియర్
- సర్పంచ్, కార్యదర్శిపై గ్రామస్తుల తీవ్ర ఆరోపణలు
- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్

కొండాపూర్, ఏప్రిల్ 24:వుదయం:





కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామ పంచాయితీలో 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు సంచలనంగా మారాయి. గ్రామంలోని పీర్ల బాయి మరమ్మతుల పేరిట ఎలాంటి పనులు చేపట్టకుండానే రూ.7.25 లక్షలను డ్రా చేసి, బినామీ ఖాతాలకు మళ్లించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి కిషోర్ పవర్ నాయక్ కుమ్మక్కై అక్రమంగా వినియోగించారని స్థానికులు మండి పడుతున్నారు. వార్డు సభ్యుల సంతకాలతో తీర్మానం తీసుకుని, అనంతరం పనులు జరగకముందే నిధులను ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది.గ్రామంలో పీర్ల బాయి మరమ్మతులు జరగకపోవడంతో అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్తులు వివరాలు కోరగా, అధికారుల సమాధానాలు తప్పించుకునేలా ఉన్నాయని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై ఈ నెల 10న జిల్లా కలెక్టర్కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి (DPO) అనిత, ఎంపీడీవోతో కలిసి ఈ నెల 22న గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. నిధుల వినియోగంలో అక్రమాలు జరిగి ఉండొచ్చన్న అనుమానంతో సమగ్ర నివేదికను సిద్ధం చేసి కలెక్టర్కు సమర్పించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిధులను వ్యక్తిగత లేదా ఇతరుల ఖాతాలకు బదిలీ చేయడం చట్టవిరుద్ధమని డీపీఓ స్పష్టం చేశారు. బాధ్యులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు.ఇక సర్పంచ్ కృష్ణ మాత్రం, పీర్ల బాయి మరమ్మతుల కోసం గ్రామ పంచాయితీ తీర్మానం మేరకే రూ.7.25 లక్షలు ఉపసంహరించామని, ఉపసర్పంచ్ సహా ఇతరుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. బాండ్ పేపర్ రాసిన విషయం వాస్తవమేనని అంగీకరించారు.గ్రామస్తులు కాజేసిన నిధులను వెంటనే రికవరీ చేయాలని, సర్పంచ్ను పదవి నుంచి తొలగించాలని, కార్యదర్శిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# రాష్ట్రస్థాయిలో మెరిసిన గద్వాల మహిళా పోలీసులు

## వ్యాసరచన పోటీల్లో విజయఢంకా

గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)



శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తూనే, మేధోపరమైన సృజనాత్మకతలోనూ తమ ప్రతిభను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు శాఖ మరోసారి చాటుకుంది. పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా 2025 లో రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బంది మధ్య నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా పోలీసు సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి తృతీయ బహుమతులను కైవసం చేసుకుని జిల్లా కీర్తి ప్రతిష్ఠలను నలుదిశలా చాటారు. జిల్లాలోని భరోసా సెంటర్లో విధులు నిర్వహిస్తున్న డబ్ల్యూఎస్ఐ బి.తారక, "క్రింది స్థాయిలో పోలీస్ వ్యవస్థ బలోపేతం" అనే అంశంపై లోతైన విశ్లేషణతో వ్యాసాన్ని సమర్పించి ఎస్సై మరియు ఆపై ర్యాంక్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని సాధించగా, మహిళా కానిస్టేబుల్ ఎ. శ్రీలత "పని ప్రదేశాల్లో లింగ వివక్షత" అనే సామాజిక అంశంపై ప్రభావవంతమైన అభిప్రాయాలను వ్యక్తం చేసి పీసీ నుండి ఎఏ ఎస్సై విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని అందుకున్నారు. ఈ విజేతలకు హైదరాబాద్లోని డీజీపీ కార్యాలయంలో 22042026 న డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి స్వయంగా ప్రశంసా పత్రాలు, 10,000 / రూపాయల నగదు పురస్కారాలను చెక్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు విజేతలను అభినందిస్తూ, సామాజిక అంశాలపై పట్టు సాధించి జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరో మెట్టు పైకి తీసుకెళ్లడం గర్వకారణమని కొనియాడారు. జిల్లా పోలీసు అధికారులు, తోటి సిబ్బంది ఈ అపురూప విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఈత సరదా విషాదం కాకూడదు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి):



వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాలు, స్విమ్మింగ్ పూల్ ల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రజలు అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు అని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈత రానివారు నదులు, బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రులు లేదా ట్రైనర్ల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

# ఆర్టీసి కార్మికుల ఉద్యమానికి వి. డి. డి. ఎఫ్. మద్దతు

వికారాబాద్ ఏప్రిల్, 24 (వుదయం బ్యూరో):




ఆర్టీసి కార్మికులు గత మూడు రోజులుగా చేస్తున్న ఉద్యమానికి వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఫోరం ప్రతినిధులు మాణిక్ రెడ్డి, మారుతి,తిరుపతి రెడ్డి,ఎమ్.దేవ దాస్ తదితరులు సంఘీభావం తెలిపారు.గురువారం నాడు వికారాబాద్ ఆర్టీసీ డిపో వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద వారు ఆర్టీసీ కార్మికులకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్,ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసి కార్మికులు ప్రధాన భూమికను పోషించారని, వారి సమస్యలు అన్నీ న్యాయమైనవని,ప్రభుత్వం స్పందించి పరిష్కరించి వారికి న్యాయం చేయాలని కోరారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలలో గొంతెమ్మ కోర్కెలు ఏమీ లేవని,తెలంగాణ ఉద్యమం కాలం నుండి వారు అడుగుతు న్నవే ఉన్నాయన్నారు.ఆర్టీసీ కార్మికులు కూడా నిరాశ నిస్పృహలకు గురి కాకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవాలన్నారు.నమ్ముకున్న కుటుంబ సభ్యులకు అన్యాయం చేసి మనం సాధించేది ఏమి ఉండదని,ఆత్మ బలిదానాలకు పాల్పడవద్దని కోరారు. తెలంగాణ ఉద్యమంలో అమరుల కుటుంబాలు నేటికీ ఘోషను అనుభవిస్తున్న పరిస్థితి ఉందన్నారు.మీకు యావత్ తెలంగాణ సమాజం అండగా ఉంటుందని తెలిపారు.ధైర్యంగా ముందుకు సాగాలని, తెలంగాణ ఉద్యమ నాయకత్వం మీకు అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ముందుగా బుధవారం నాడు ఆత్మ బలిదానం చేసుకున్న నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్టీసి కార్మిక సంఘాల నాయకులు రాజేష్,గోపాల్,అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

వెల్దండ, ఏప్రిల్ 24 (వు దయం) :

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పండుగల జాబితాలో చేర్చడం పట్ల నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జిల్లా కార్యవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు




# తై బజార్ వేలం పాట వాయిదా

- సిద్దిపేట కమిషనర్ అశ్రీత్ కుమార్

సిద్దిపేట, ఏప్రిల్ 24 ( వుదయం ):



సిద్దిపేట పురపాలక సంఘం పరిధిలో నిర్వహించాల్సిన తై బజార్ వేలం పాటను అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు కమిషనర్ అశ్రీత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.చిరు వ్యాపారుల నుంచి వ్యాపార నిర్వహణ రుసుమును సేకరించి, ఆ ప్రాంత నిర్వహణకు వినియోగించేందుకు ఈ వేలం పాటను నిర్వహించాల్సి ఉండగా, ముందుగా నిర్ణయించిన 2404 2026 తేదీకి బదులుగా ఇప్పుడు 01052026 రోజున మధ్యాహ్నం 4:00 గంటలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు ఈ నెల 30042026లోపు పురపాలక సంఘం పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ (DD) చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం పురపాలక సంఘం కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- తాసిల్దార్ కార్తీక్ కుమార్

వెల్దండ, ఏప్రిల్ 24 (వు దయం) :




మండలంలోని వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ మరియు శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వేసవి శిక్షణ పోస్టర్ లు తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఆవిష్కరించారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.మండలంలోని మోడల్ హైస్కూల్లో ఏప్రిల్ 25 నుండి మే 15 వరకు 20 రోజులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించుచున్న సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని వారు వివరించారు.వేసవి సెలవులను వృధా చేయకుండా విద్యార్థులు ఒక మంచి చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ప్రాచీన కాలం నాటి సాంస్కృతిక కార్యక్రమాలు నేటి సమాజంలో కనుమరుగైపోవడం వలన ఈ వందేమాతరం ఫౌండేషన్ మై విలేజ్ మోడల్ విలేజ్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారు నిర్వహిస్తున్న ఈ యొక్క కార్యక్రమం చాలా అద్భుతం అని వారు పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా వివరించారు..ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి శ్రీరామ్ బ్రాంచ్ ఇన్చార్జిలు గోరేటి మల్లేష్ రవళి పావని శ్రీకళ పాల్గొన్నారు

# గోవిందా పూర్ లోపోషణ పక్షం కార్యక్రమం

- చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం

దౌల్తాబాద్, ఏప్రిల్ 24 (వుదయం):




దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని దౌల్తాబాద్ సెక్టార్ గోవిందాపూర్ గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీబీ ఈవెంట్లో భాగంగా అర్హులైన చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ, పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భవతులు గర్భం నిర్ధారణ అయిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకుని ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే గ్రామ సర్పంచ్ దాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎం నాగరాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ రేణుక, అంగన్వాడీ టీచర్, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

# 27 నుంచి 29 వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవాలు

- చౌదరిపాలెం లో ఆధ్యాత్మిక శోభ
- మూడు రోజులపాటు ఘనంగా ఉత్సవాలు

దౌల్తాబాద్, ఏప్రిల్ 27 (వుదయం):



సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని చౌదరిపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవాలు ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, మృత్యుంజయ హోమం, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, వాస్తు హోమాలు, యాగశాల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే అష్టదిక్పాలక పూజలు, వేద పారాయణం, అగ్నిప్రతిష్ట, ప్రత్యేక లక్ష్మీ అభిషేకం, స్వామివారి వాహన సేవలు జరుగుతాయి.రెండో రోజు (ఏప్రిల్ 28) ఉదయం నుంచి స్వామి వారి పంచామృత అభిషేకం, అర్చనలు, అఖండ దీపారాధనతో పాటు పురుషసూక్త, లక్ష్మీసూక్త, దుర్గాసూక్త పారాయణాలు, రుద్రహోమం, మృత్యుంజయ హోమం, వాహన సేవలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుంది. మూడో రోజు (ఏప్రిల్ 29) అవభృథ స్నానం, ఆంజనేయ స్వామి అభిషేకం, చందనార్చన, బలి ప్రదానం, పూర్ణాహుతి, స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా జరుగుతాయి. అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహిస్తారు.ఈ సందర్భంగా మూడు రోజులపాటు భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చల్లువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ కోరింది.



సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి

## -175 మందికి చెక్కుల పంపిణీ

యాలల, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) సీఎం సహాయనిది ఎంతో మంది పిల్లలకు అండగా నిలుస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ నియోజకవర్గ సాయి సీఎం సహాయ నిధి 65 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆసుపత్రిలో వైద్యం ఖర్చులకు బాగా పెరిగిపోయాయని తెలిపారు. డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సీఎం సహాయనిధి అందించడంతో కొంత ఇబ్బంది తగ్గుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరూ క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి అందాలంటే సమయం పట్టిదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత వెంట వెంటనే చెక్కులను అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి విద్యా వైద్యం కోసం ఎంత కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారసింగ్ నాయకులు ఉత్తం చందు ముదిరాజ్ ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలి

### అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్ అందజేత. పోషణ పక్షం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





నారాయణఖేడ్ ఏప్రిల్ 24(వుందయం):అంగన్వాడి సేవలు మరింత ప్రజలకు దగ్గర చేయడాని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పోషణ పక్షం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం అందజేసిన నూతన మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా "పోషణ పక్షం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచడానికి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని డిజిటలైజ్ చేయడానికి ప్రభుత్వం టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేసిందని అన్నారు.అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలి.చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.సాంకేతికతను అందిపుచ్చుకుని రికార్డుల నిర్వహణను సులభతరం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి,షారుఖాన్,మహేష్ చౌహాన్, సుబుర్,మైతాబ్,వివేకనంద,లక్ష్మణ్, తాహెర్ అలీ, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,మరియు ఐసిడిఎస్ ( ఐ సి డి ఎస్) అధికారులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు , టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువు కోసం 10,000 ఆర్థిక సాయం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 24 (వుదయ0 )వెల్దండ మండలం పొతేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు వెంకటయ్య కుమార్తెకు పై చదువుల కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారువెంకటయ్య కుమార్తె చదువులో మెరుగైన ఫలితాలు సాధించి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ సహాయం ఆమె విద్యాభ్యాసానికి తోడ్పడుతుందని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడు పుట్ట రామిరెడ్డి, జంగిలి నిరంజన్, తోపాటు నాయకులు పాల్గొన్నారు

# బాల్య వివాహం అడ్డుకోవడంలో బీభత్స వైఫల్యం పెళ్లికూతురు మాయ

### చెల్లిని ఎత్తుకెళ్లిన అధికారులు!



గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):బాల్య వివాహాన్ని అడ్డుకోవాల్సిన అధికారుల నిర్లక్ష్యం ఒక మైనర్ బాలిక జీవితాన్ని చిక్కుల్లోకి నెట్టింది. పెళ్లి కూతురు గుర్తింపులో జరిగిన ఘోర తప్పిదం వల్ల అసలు పెళ్లి జరిగిపోగా, సంబంధం లేని చిన్నారిని అధికారులు రక్షణ కేంద్రానికి తరలించిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో సంచలనం రేపింది. సమాచారం మేరకు గద్వాల మండలానికి చెందిన ఓ మైనర్ బాలికకు ధరూర్ మండలానికి చెందిన యువకుడితో వివాహం నిశ్చయమైంది. దీనిపై ముందస్తు సమాచారం అందుకున్న ఐసీడీఎస్, పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే అధికారుల రాకను ముందుగానే గుర్తించిన పెళ్లి పెద్దలు పక్కా ప్రణాళికతో అసలు పెళ్లి కూతురిని అక్కడి నుంచి తప్పించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సరైన ధృవీకరణ లేకుండానే అక్కడ ఉన్న మరో చిన్నారిని పెళ్లి కూతురిగా భావించి అదుపులోకి తీసుకున్నారు. పెళ్లి పత్రిక, ఆధార్ వివరాలు వంటి ప్రాథమిక నిర్ధారణలు చేయకుండా తీసుకున్న ఈ చర్యపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తల్లిదండ్రులు సైతం పెళ్లి ఆగిపోకూడదన్న ఉద్దేశంతో అధికారులను తప్పుదోవ పట్టించినట్లు సమాచారం. అధికారులు చిన్నారిని తీసుకుని వెళ్లిన కొద్దిసేపటికే అసలు పెళ్లి కూతురు ప్రత్యక్షమైంది. వెంటనే ధరూర్ యువకుడితో ఆ బాలిక వివాహం సమీప దేవాలయంలో ఎవరికి తెలియకుండా నిర్వహించారు. తాము బాల్య వివాహాన్ని అడ్డుకున్నామని అధికారులు భావిస్తున్న సమయంలోనే ఈ వివాహం ముగిసిపోవడం గమనార్హం.ఈ ఘటనపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పక్కా సమాచారం ఉన్నప్పటికీ సరైన చర్యలు తీసుకోక పోవడం, తప్పు వ్యక్తిని తరలించడం వంటి అంశాలపై అధికారుల పనితీరును తీవ్రంగా విమర్శిస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు మద్దతు

### భీమ్ ఆర్మీ తెలంగాణ చీఫ్ సిద్దు రావణ్



జహీరాబాద్,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) : జహీరాబాద్ పట్టణంలోని బస్ డిపో వద్ద మూడోరోజు ఆర్టీసీ కార్మికుల సమ్మెలో భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ సిద్ధూ రావణ్ టీం తో కలిసి మద్దతు తెలిపారు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తూజుపేటఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకోవడం జరిగింది శంకర్ గౌడ్ మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యగా సిద్దు రావణ్ ఆరోపించారు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 900 రోజులు గడిచిన అమలు కాలేదని మండిపడ్డారు ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో కార్మికులు కర్షకులు కూలీలు ఏకమై నాజీలకంటే మించిన నైజామోడ్ని నాశనం చేశారు చలి చీమలు ఏకమై పాము యొక్క కను గుడ్డు పీకినట్లు నీ పాలన కూడా అతి తొందరలోనే కుప్పగూలి పోతది నీకుపరిపాల శాతకాకపోతే రాజీనామా చేయమని ఆయన హెచ్చరించారు పరిపాలన చేతగానోడు సీఎం అయితే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలు చేస్తున్నారని చెప్పి సిద్దు రావణ్ పేర్కొన్నారు ఆర్టీసీ కార్మికుల యొక్క ప్రధానమైన డిమాండ్లను తొందరలోనే పరిష్కరించాలని

1. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వ సర్వీసులో విలీనం చేయాలి
2. 2021, 30% ఫిట్మెంట్తో 2025 పారిటతో అమలు చేయాలి
3. ప్రభుత్వం ఆర్టీసీ రుణాలు తీసుకొని బడ్జెట్లో మూడు శాతం కేటాయించాలి
4. 2017 ప్రకారం అమలు చేసిన అలవెన్స్ లను అడ్వాన్సులను వేతనాలను రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగస్తులు యొక్క డ్యూస్ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు త్వరగా ప్రభుత్వం దిగివచ్చి ఆర్టీసీ కార్మికుల యొక్క సమస్యల తొందర్లో పరిష్కరించాలని భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ డిమాండ్ చేశారు చెయ్యనీయెడల త్వరలోనే ఒక నిర్ణయం తీసుకొని అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు జేఏసీ నాయకులు మాణిక్, వసీం, చంద్రయ్య శ్రీనివాస్ రాజు వీరన్న స్వాతి భీమ్ ఆర్మీ టీం సలీం, శ్రీకాంత్, సందీప్, నాని, భాను ప్రసాద్, సాయి కుమార్ తదితరులు ఈ సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు

# అంగన్వాడి కేంద్రంలో అందుబాటులోకి ఆన్లైన్ సేవలు

### తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి



అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ లు అందిస్తున్న ఎమ్మెల్యే




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

యాలాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం ఆన్లైన్ సేవలను అందుబాటులో తేవడం జరిగిందని తాండూరు శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో తాండూర్ నియోజకవర్గం అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలలో అభివృద్ధికి పెద్ద పీట వస్తుందని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే అంగన్వాడీల పటిష్టతకు చేయూతను అందిస్తుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికార అందించేందుకు తగు చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించడం జరిగినది అన్నారు. అన్ని రంగాలతో పాటు అంగన్వాడి కేంద్రాలు కూడా సమర్థవంతంగా చేసేందుకు స్మార్ట్ ఫోన్ పంపిణీ చేయడం జరిగిన తెలిపారు. పెరుగుతున్న సాంకేతిక జ్ఞానంతో పాటు అంగన్వాడి కేంద్రాలను కూడా సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్మార్ట్ఫోన్లను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికా పోషకాహార సామర్థ్యం పెంపొందించదు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్ నీరజబాల్ రెడ్డి. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారాసింగ్. తాండూర్ మున్సిపల్ కౌన్సిలర్లు అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మబలిదానాలు వద్దు

## హక్కుల సాధనకు కలిసి పోరాడుదాం

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) ఆర్టీసీ కార్మికులు హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మబలిదానాలకు పాల్పడవద్దని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తనను తీవ్రంగా కలిచివేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆర్టీసీ కార్మికులు హక్కుల కోసం పోరాడటం సమంజసమేనని, అయితే తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల కుటుంబాలు నష్టపోతాయని అన్నారు. కార్మికులంతా ధైర్యంగా, ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగించాలని సూచించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.పీఆర్సీతో పాటు కార్మికుల న్యాయమైన డిమాండ్లను కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల్లో విశ్వాసం కల్పించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్మికులు అధైర్యానికి లోనుకాకుండా, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు."మీ హక్కుల సాధనలో మేమంతా మీ వెంటే ఉంటాం. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మబలిదానాలకు పాల్పడవద్దు" అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మరోసారి విజ్ఞప్తి చేశారు.



# నస్కల్ నగరం గ్రామలలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామసభ

మెదక్ జిల్లా (వుదయం ప్రతినిధి )

నిజాంపేట మండలం నస్కల్ నగరం గ్రామలలో శుక్రవారం రోజున జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్లు నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ అంతంపల్లి సుశీల సురేష్ బాబు అధ్యక్షతన ప్రత్యేకంగా గ్రామ సభ సమావేశం ఏర్పాటు చేయుట జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఎంపీవో హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ సమావేశంలో 2026-27 సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జిపిడీపీ ను తయారు చేయటం జరిగింది. అలాగే ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఉపాధి కూలీలు వేసవి కాలం దృష్ట్యా ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ముగించుకోవాలని సూచించడం జరిగింది. ఉపాధి హామీ పనుల దగ్గర నీడ కొరకు షెడ్డు నిర్మాణం, త్రాగునీటి సరఫరా చేయడం, మెడికల్ కిట్టు అందుబాటులో పెట్టడం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పని వద్ద ఏర్పాటు చేయడం, బడ్జెట్ కి అనుగుణంగా పనుల ప్రణాళిక తయారు చేసుకోవడం శానిటేషన్ పారిశుధ్యం సీసీల నిర్మాణం తదితర పనులను ఎంపిక చేసుకుని ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చేయాలని గ్రామ సభలో ఎంపీడీవో చూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్లు పాగాల దేవరాజ్, గుగ్లోత్ నాజం, ఎంపీ ఓ రజినీకాంత్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మమత,వార్డు మెంబెర్ శ్రీకాంత్, రహీం, సుభాష్, దుబాసి సంజీవ్, పాగాల మల్లయ్య, అంగన్వాడి టీచర్లు మంజుల, పద్మ, ఆశ వర్కర్ సంతోష, సీనియర్ మెట్ గోపి, గ్రామ ప్రజలుఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు శివయ్య మృతి

### మృతుడు శివయ్యకు సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మృతుని కుమారుడు వినోద్ కూడా తెలంగాణ ఉద్యమంలో మరణించాడు



వట్టిపల్లి ,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)మండలం కేరూర్ గ్రామంలో పార్టీ సీనియర్ నాయకుడు శివయ్య మరణం పట్ల ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడినప్పటి నుంచి కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం కోసం శివయ్య విస్తృతంగా తిరిగి పార్టీని బలోపేతం చేశారని గుర్తు చేసుకున్నారు. అలాగే శివయ్య కుమారుడు వినోద్ కుమార్ కూడా మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశాడని డిసెంబర్ 9 ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్టు కేంద్రం ప్రకటించడంతో తీవ్ర ఆవేదనకు గురై ఆనాడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన గుర్తు చేసుకున్నారు. అయితే కెసిఆర్ గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శివయ్య మరో కుమారుడికి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. ఆయన మరణవార్త తెలిసినవెంటనే కెరూర్ గ్రామంలో ఆయనకు నివాళులు అర్పించి ఆయాన కుటుంబ సభ్యులను ఓదార్చారు మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే భరోసా

### తనవంతు సాయం చేశారు.





నారాయణఖేడ్ ,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) నారాయణఖేడ్ నియోజకవర్గపరిధిలోని కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామంలో నిన్న రాత్రి చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాద బాధితులను శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి పరామర్శించారు. బీబీపేట్ గ్రామానికి చెందిన కాంద్రపల్లి సుశీల ,భర్త సాయిలు నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలిచారు.ప్రమాదంలో సర్వం కోల్పోయిన సుశీల కుటుంబానికి ఎమ్మెల్యే తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కుటుంబ పోషణకు ఇబ్బంది కలగకుండా బియ్యం, పప్పులు వంటి నిత్యావసర సరుకులను స్వయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.బాధితులకు ప్రభుత్వం తరపున కూడా పూర్తి స్థాయిలో సహాయం అందేలా చూస్తానని, ఎవరూ అధైర్యపడవద్దని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డ పేద కుటుంబాలను ఆదుకోవడం మన అందరి బాధ్యతాన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటాంఅని బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుండు స్వప్న మోహన్ మాజీ జడ్పీటీసీ,సాయిలు గ్రామ సర్పంచ్,పెద్దలు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం అత్యంత విషాదకరం

**అంబటి**



కొండపాక ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) :ఆర్టీసీ సంస్థను కాపాడుకునేందుకు, కార్మికుల హక్కుల సాధన కోసం గత మూడు రోజులుగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం నుండి సరైన స్పందనలేనందున, సమ్మెలో చురుకుగా పాల్గొంటున్న నర్సంపేట్ ఆర్టీసీ బస్ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఒంటి పైన పెట్రోల్ పోసుకుని ప్రాణత్యాగం చేయడంతోనే అర్థమౌతుంది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధపాలన, కార్మిక వ్యతిరేక ధోరణి అర్థమవుతుంది అన్నారు బీఆరెస్ రాష్ట్ర నాయకులు అంబటి బాల చందర్ గౌడ్.ఈ సందర్భంగా మృతుడు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్న అన్నారు.ఏ సమస్యకైనాహో ఆత్మహత్యనే పరిష్కారం కాదని, కార్మికుల హక్కుల కోసం పోరాటం అవసరమే కానీ అది ప్రాణత్యాగాలతో కాకుండా, సంఘటితంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో కొనసాగాలన్నారు.శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణ భరోసా కల్పించాలని, తక్షణ ఆర్థిక సహాయం, కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తూ, ప్రభుత్వపరంగా అన్ని విధాల మద్దతు అందించాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటమే మార్గమని, ప్రజల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడే శక్తులు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## వెలికట్టలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మానస సురేందర్ రావు



కొండపాక, ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) వరికోతలు మొదలైన సందర్భంగా మండలపరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తూన్నారు. ఇందులోభాగంగా శుక్రవారం రోజు వెలికట్ట గ్రామపంచాయతీ పరిధిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మానస సురేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయని రైతులందరు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ధాన్యం తడిచిపడవకుండాచూసుకోవాలన్నారు.

ఆరిన దాన్యాన్నిహో దళారులకు అమ్మి మోసపోకుండా ఉండాలని ప్రభుత్వం ఆలోచించి ఈ కొనుగోలు కేంద్రాలనుఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు.ఆరబెట్టిన వడ్లలో తాలు లేకుండా క్లీన్ చేసి సెంటర్లో అమ్మినట్టయితే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు.నాణ్యమైన మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలుగా ధర నిర్ణయించగా, ప్రభుత్వం తరుపున సన్నరకం వడ్లకు 500 రూపాయల బోనస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమ్ముల పరశురాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు, వార్డు సభ్యులు ఇంగాల ముత్యం రావు,అమ్ముల వజ్రమని రాజు, గంపల బాబు, దొమ్మట కావ్య రవి, కొమురవెల్లి శ్రావణి రాజు, అమ్ముల భాస్కర్, రైతులు, హమాలీ సోదరులు పాల్గొన్నారు.

## వాసవి జయంతి అధికారిక ప్రకటనపై
# ఆర్యవైశ్యుల కృతజ్ఞత సభ



సంగారెడ్డి, ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి)వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీలో శుక్రవారం కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత మాట్లాడుతూ, వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని అధికారిక పర్వదినంగా ప్రకటించడం ఆర్యవైశ్య సమాజానికి గర్వకారణమని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ, వాసవి జయంతిని అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 26న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సభ జరుగుతుందని పేర్కొన్నారు.వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించేందుకు విశేష కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాతకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బెజగం శ్రీనివాస్, కౌన్సిలర్ తోపాజి వీణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మిర్యాల పాండురంగం, ప్రధాన కార్యదర్శి అక్షంతల మదన్ మోహన్, మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధాకిషన్, జూలకంటి బుచ్చిలింగం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పుల్లూరి ప్రకాష్, వాసవి మహాసంస్థాన్ ప్రధాన కార్యదర్శి ఇల్లింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి నామ భాస్కర్, యువజన విభాగం అధ్యక్షుడు తోపాజి హరీష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తోపాజి తేజవతి, పట్టణ అధ్యక్షురాలు అక్షంతల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఔషద్ 2026 అంతర్జాతీయ సదస్సు ముగింపు



నర్సాపూర్ ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి)నర్సాపూర్: నర్సాపూర్‌లోని వైపర్ ఫార్మసీ కళాశాలలో "ఔషద్ 2026" అంతర్జాతీయ సదస్సు రెండవ రోజు శుక్రవారం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేవీకే కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. ఎన్. రఘునందన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ రంగం ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు ప్రయోగాలపై దృష్టి సారించి కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించి లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిర్వహించిన ఓరల్, పోస్టర్ ప్రజెంటేషన్లలో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే "విష్ణు కప్ 2025" క్రీడల విజేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి. రాజశేఖర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణన--2027 (సెన్సస్-2027) ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) రాబోయే జనగణన--2027 (సెన్సస్-2027) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఎంపికైన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు శనివారం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన అమలు సులభమవుతుందని తెలిపారు ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు శిక్షణలో భాగంగా ఇంటింటి వివరాల సేకరణ విధానం డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు ప్రజలతో వ్యవహరించే తీరు గోప్యత పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు అలాగే ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలపై మార్గదర్శకాలు అందించారు జిల్లాలో జనగణన ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ప్రతి ఇంటి సమాచారం సరిగ్గా నమోదు చేయాలని అధికారులందరికీ సూచించారు ప్రజల సహకారం లేకుండా జనగణన సాధ్యం కాదని అందువల్ల ప్రజలు కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి తహసిల్దార్ లు శిక్షకులు ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

# రైతులు వాణిజ్య పంటలను సాగు చేయాలి

## రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సాహం అందించాలి...
## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





కోరుట్ల ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) రైతులు వాణిజ్య పంటలను సాగు చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు శుక్రవారం కథలాపూర్ మండలంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యటించారు ఈ సందర్భంగా తాండ్రియాల భూషణ్ రావు పేట సిరికొండ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో దుంపేట గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విచ్చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం దుంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరగా గ్రేడ్-ఏ రకానికి 2389 రూపాయలు చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తూ నాణ్యమైన విద్యుత్ ఎరువులు మెరుగైన విత్తనాలను అందిస్తున్నారని పేర్కొన్నారు అదేవిధంగా రైతులకు ఒకేసారి రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు సన్న వడ్లు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు

పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు ఎల్లంపల్లి నీటిని మూడు సార్లు విడుదల చేసినట్లు తెలిపారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని వారు పండించిన పంటలను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు అవసరమైతే జిల్లా కేంద్రంలోని గోదాములను వినియోగిస్తామని తెలిపారు రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు ఇక రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలన్నారు మన ప్రాంతంలోనీ రైతులకు సిద్దిపేట నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు రైతులు వాణిజ్య పంటల వైపు మల్లాలన్నారు ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన రైతులకు కోతుల బెడద అకాల వర్షాల వడగళ్ల బెడద ఉండదని తెలిపారు రైతులో మారుతున్న కాలానికి అనుగుణంగా వంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


## మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో పేస్ ఐకెపి ఆకారంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం అనుకోండి కేంద్రాలను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి స్థానిక సర్పంచ్ సర్కిళ్ల నతిక నరేష్ లతో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు అందులో భాగంగా రైతులు ఎక్కడికో వెళ్లి వరి ధాన్యాన్ని అమ్ముకోకుండా సొంత ఊరిలోనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర 2389 రూపాయలకు ధాన్యాన్ని విక్రయించుకొని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు దళారులను ధాన్యాన్ని అమ్ముకొని మోసపోవద్దన్నారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా పేదల అభివృద్ధి సంక్షేమం కోసమే పాటుపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు స్థానిక సర్పంచ్ సర్కిళ్ల లతిక నరేష్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ నాయకులు పల్లపు అశోక్ మోహన్ రావు పేట ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు పేస్ ఐకెపి సభ్యులు మహిళలు రైతులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శంకర్ గౌడ్ ఆత్మబలిదానం కలచివేసింది

## కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలి...
## డాక్టర్ చిట్నేని రఘు



మెట్ పల్లి ఏప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మబలిదానం చేసుకోవడం తీవ్రంగా కలచివేసిందని ప్రముఖ వైద్యుడు సామాజిక సేవకుడు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఒక కార్మిక బిడ్డను కోల్పోవడం యావత్ సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం బాధాకరమని అన్నారు ఆత్మహత్యలు ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని స్పష్టం చేశారు మరణం నిశ్శబ్దాన్ని మిగిలిస్తుందని కానీ పోరాటానికి సజీవమైన గొంతుక అవసరమని తెలిపారు కార్మికులు నిరాశకు లోనుకాకుండా ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు ప్రాణాలు తీసుకుని కుటుంబాలను అనాథలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు మన హక్కుల కోసం ఐక్యంగా పోరాడితే విజయం సాధ్యమవుతుందన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడాలని సూచించారు శంకర్ గౌడ్ మరణానికి నైతిక బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు కార్మికుల హక్కులు రాజ్యాంగ బద్ధమైనవని గుర్తు చేశారు వారికి రావాల్సిన ప్రయోజనాలు ఆలస్యం చేయకుండా అందించాలన్నారు చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు కార్మికుల ఆవేదనను ప్రభుత్వం గౌరవంగా వినాలని సూచించారు ఇలాంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు కార్మికుల సంక్షేమమే సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు శంకర్ గౌడ్ త్యాగం వృథా కాకుండా న్యాయం జరగాలని డాక్టర్ చిట్నేని రఘు ఆకాంక్షించారు

# కన్నతండ్రిని పోషించని కర్కశ కొడుకులు



జగిత్యాల ఎప్రిల్ 24 (ఉదయం ప్రతినిధి) తన కొడుకులు సత్తయ్య శేఖర్ లు పోషించడం లేదని జిల్లాలోని బీర్పూర్ మండలం కమ్మునూర్ గ్రామానికి చెందిన తోట భూమరాజం అనే వృద్ధుడు (76) జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు కాగా ఆ వృద్ధుడు శుక్రవారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో విలేకరుల కు తన గోడు వినిపించారు తన పెద్ద కొడుకు సత్తయ్య నాకు సంబందించిన 5 ఎకరాల 14 గుంటలు బలవంతంగా పట్టా చేయించు కున్నాడని మరో 1 ఎకరం 9 గుంటలు నా పెద్ద కొడుకు అతని బిడ్డల పేరిట పట్టా చేయించుకున్నప్పటికీ పెద్ద కొడుకుతో పాటు చిన్న కొడుకు శేఖర్ లు నన్ను పోషించక పోవడంతో అనారోగ్యంతో కన్నులు కూడ సరిగా కనపడక తినడానికి తిండి లేక పలు ఇబ్బందులు పడుతున్నానని రోధించాడు అనంతరం ఆ వృద్ధుడిని హరి అశోక్ కుమార్ తీసుకెళ్లి ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ వృద్ధుని కేసులో ఇది వరకే వయోవృద్ధులు సంరక్షణ చట్టం కింద ఇచ్చిన ఉత్తర్వులు పాటించని కొడుకులకు తీర్పు ఉల్లంఘున కింద 6 నెలల జైలు శిక్ష విధింపునకు కేసు నమోదు చేశారు వృద్ధుడి వెంట సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పిసి హన్మంత్ రెడ్డి సంఘ ప్రతి నిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్మల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

- లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేత...
- కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
- కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్







కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని శుక్రవారం గృహప్రవేశ వేడుకలు చేపట్టిన అబిబ్ పాషా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథులుగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి సంక్షేమ కోసం అనునిత్యం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఇల్లు లేని పేద మధ్యతరగతి ప్రజల కల సహకారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే తప్పకుండా అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నాయకులు పల్లపు అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె...

- మూడో రోజు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బిజెపి మద్దతు.
- ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం ఆత్మ బలిదానం చేసుకున్న శంకర్...
- శంకర్ కుటుంబానికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి...




కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) ఇంట్లో పట్టణ బస్టాండ్ సమీపంలో ఆర్టీసీ కార్మికులు తమ హక్కులు వేతనాల పెంపు ఉద్యోగ భద్రత ఇతర సంక్షేమ అంశాల కోసం సమ్మె చేస్తున్నారు శుక్రవారం తో మూడవ రోజుకు చేరుకున్న సమ్మెకు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనుప్ రావు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ నిజామాబాద్ పార్లమెంటు కన్వీనర్ గుంటుక సదాశివ్ జిల్లా నాయకులు సుదవేణి మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ మాజీ కౌన్సిలర్ పిండం గణేష్ సీనియర్ నాయకులు గిన్నెల శ్రీకాంత్ మేకల గణేష్ దమ్మ సంతోష్ లు సంఘీభావం తెలిపారు ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయడానికి కోరుట్ల డిపో ఉద్యోగులందరూ కలిసి జేఏసీగా ఏర్పడి సమ్మెలో పాల్గొనడం జరిగిందని ఇందులో భాగంగా ప్రధానంగా ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం యూనియన్లకు పునరుద్ధరణ పెండింగ్ పిఆర్సీలు అలాగే 32 డిమాండ్ల పైన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ గురించి పెట్టిన అంశాలను నెరవేర్చాలని కోరుతూ ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఇట్టి సమ్మె నోటీస్కు జేఏసీ నాయకులను ప్రభుత్వం చర్చలకు పిలవడం జరిగింది పట్టి చర్చలు విఫలం కావడంతో సమ్మె చేయడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్టీసీ జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి ప్రభుత్వం ముందుంచి డిమాండ్లను పరిష్కరించవలసిందిగా కోరుట్ల డిపో ఆర్టీసీ జేఏసీ నేతలు కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో ఉద్యోగులందరూ కలిసి ఆర్టీసీ జేఏసీగా ఏర్పడి సమ్మెలో పాల్గొన్నారు సమ్మె నేటితో మూడవ రోజుకు చేరింది ఇట్టి సమ్మెకు సంఘీభావం తెలిపినందుకు ఆర్టీసీ పక్షాన బిజెపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ జేఏసీ తలపెట్టిన డిమాండ్ ను ప్రభుత్వం పరిష్కరించే వరకు భారతీయ జనతా పార్టీ మీ పక్షాన వెన్నంటి ఉంటుందని హామీ ఇచ్చారు సమ్మె సమయంలో కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు శాంతియుతంగా నిరసన తెలపాలి కార్మికుల ఐక్యతను వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు

### అలంపూర్ పురపాలక సంఘం కో - ఆప్షన్ సభ్యుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు




అలంపూర్ ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. ఈ కోఆప్షన్ ఎన్నికలో ఎన్నికైన సభ్యులు పి. కృష్ణమూర్తి, ఫర్జానా, ముజీబ్, లీలావతమ్మ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు అందరూ బిఆర్ఎస్ మద్దతుతో ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. భవిష్యత్తులో అలంపూర్ మున్సిపాలిటీలో మీ అనుభవమైన పరిజ్ఞానం వల్ల ఇంకా మంచి సేవలు చేయాలని, అలంపూర్ మున్సిపాలిటి అభివృద్ధి దిశగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య కిట్ల పంపిణీ

- అదునాతన పద్ధతిలో కాటమయ్యకిట్ల తయారు
- ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్ల ను అందజేస్తుంది...
- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ గొల్లపల్లి రోడ్డు మోతే ఎల్లమ్మ ఆలయం గౌడ సంఘం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈదులు తాళ్లు ఎక్కి కల్లు గీసే గౌడ సోదరుల కోసం కాటమయ్య రక్ష కిట్లను అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ గౌడ సోదరులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చాలా సార్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్ల ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు ఈ ప్రమాదాలను నివారించేందుకు ఆధునికతను జోడించి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం తయారు చేసి అందిస్తుందని విన్నవించారు గీత కార్మికులు సులువుగా తాటి చెట్లు ఎక్కేలా ఈ కిట్లను రూపొందించారని అన్నారు

ప్రమాదవశాత్తు తాటి చెట్ల మీద నుంచి కింద పడకుండా ఈ పరికరాల్లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించారని వ్యాఖ్యానించారు ఒక్కో కిట్లో మొత్తం 6 పరికరాలు ఉంటాయని తాడు క్లిప్పులు హ్యాండిల్స్ స్లింగ్ బ్యాగ్ లెగ్ లూప్ వంటి వన్నీ వేర్వేరుగా ఉంటాయని వివరించారు ప్రస్తుతం గీత కార్మికులు ఉపయోగిస్తున్న సాంప్రదాయ కిట్ల తరహాలోనే ఈ పరికరాలు ఉంటాయని ఎన్నో రకాల ఆలోచనలు చేసి కిట్లను తయారు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డాక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ సర్పంచ్ మహేష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వేశ్వర రావ్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్ గౌడ సంఘం సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం


*కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి*
*కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు*



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకెపి ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వివిధ కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టింగుల పేరుతో రైతులను మోసం చేసిందని కానీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలిగిన ప్రభుత్వం ఆదుకుంటుందని తూకం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఊరుకోబోమన్నారు మండలంలోని నాగులపేట సంఘం మోహన్రావుపేట చిన్న మెట్పల్లి గుమ్లాపూర్ యూసుఫ్ నగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆయా గ్రామాల సర్పంచులు జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ శంకర్ గౌడ్ రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి డైరెక్టర్ బూస రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ప్లాట్ డాక్యుమెంట్లు మిస్ అయినాయి





మెదక్ జిల్లా ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గుగులోతు రవి కి సంబంధించిన సర్వే నంబర్ 1526 లో బ్లాక్ నెంబర్ 17 ప్లాట్ నెంబర్ 225.05 చదరపు గజాలు 188.17 చదరపు మీటర్ల ప్లాట్ డాక్యుమెంట్లు గత వారం రోజుల క్రితం రామయంపేట నుండి నిజాంపేట కు బస్సులో ప్రయాణం చేస్తున్న క్రమంలో మర్చిపోవడం జరిగిందని ఆ విలువైన డాక్యుమెంట్లు పోవడంతో తను మనోవేదనకు గురి కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు ఎవరికైనా ఈ యొక్క డాక్యుమెంట్లు దొరికితే సంబంధిత నా యొక్క ఫోన్ నెంబర్ 9494980744 కు ఫోన్ చేసి ఇస్తారని మనవి చేస్తున్నాను. యొక్క డాక్యుమెంట్లో తూర్పు దిక్కున 15 ఫీట్ల రోడ్డు పడమర దిక్కున సామల బాలయ్య ఉత్తరమున రేవెల్లి సత్యనారాయణ దక్షిణమున ప్లాటుకు వెళ్లే దారి గుర్తులుగా ఉన్నాయని ఎవరికైనా దొరికినచో నాకు ఇవ్వగలరని వేడుకుంటున్నాడు.

# కో-ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక




అలంపూర్ ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సైదులు, చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతనలో జరిగిన సమావేశంలో నలుగురు కో-ఆప్షన్ అభ్యర్థులను కో-ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాగన్న గౌడ్, సువర్ణమ్మ, శంషాద్ బేగం, మౌలా ను 13 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో ఆప్షన్ మెంబర్స్ ఎన్నిక అనంతరం నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మున్సిపాలిటీ పరిధిలోని 1 నుండి 20 వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో, పాలకవర్గంతో సమన్వయం చేసుకుంటూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# జనగణన 2027 ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డిఎస్ లత**

జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) రాబోయే జనగణన--2027 (సెన్సస్-2027) కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ఎంపికైన ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు శుక్రవారం సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పన అమలు సులభమవుతుందని తెలిపారు ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు శిక్షణలో భాగంగా ఇంటింటి వివరాల సేకరణ విధానం డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు ప్రజలతో వ్యవహరించే తీరు గోప్యత పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు అలాగే ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలపై మార్గదర్శకాలు అందించారు జిల్లాలో జనగణన ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ప్రతి ఇంటి సమాచారం సరిగ్గా నమోదు చేయాలని అధికారులందరికీ సూచించారు ప్రజల సహకారం లేకుండా జనగణన సాధ్యం కాదని అందువల్ల ప్రజలు కూడా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ తహసిల్దార్ లు శిక్షకులు ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

# చెక్‌పోస్ట్ ఏర్పాటు

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




నారాయణపేట టౌన్ ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి)
యాసంగి (రబీ) సీజన్‌లో వరి కొనుగోళ్ల సందర్భంగా పొరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం అక్రమంగా రాకుండా, అలాగే రాష్ట్రంలోని పిడిఎస్ సీఎంఆర్ బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలింపును నిరోధించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 06 బోర్డర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.జిల్లాలోని చెక్ పోస్టులు. .జలాల్పూర్ చెక్‌పోస్ట్, నారాయణపేట, కాన్ కుర్తి చెక్‌పోస్ట్ దామరగిద్ద,చేగుంట చెక్‌పోస్ట్ కృష్ణ మండలం,కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్ కృష్ణ,సమస్తాపూర్ చెక్‌పోస్ట్ ట్యూకర్,ఉజ్జెల్లి చెక్‌పోస్ట్ మాగనూరుఈ చెక్‌పోస్టుల వద్ద పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయబడుతుందని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం అక్రమంగా రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెక్‌పోస్టుల ద్వారా వెళ్లే ప్రతి వాహనానికి సంబంధించిన ఈ వే బిల్ ,ఇతర రవాణా పత్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, అనుమతులు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్, డ్రైవర్ వివరాలు, గమ్యస్థానం వంటి సమాచారాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.వరి వ్యాపారంలో పాల్గొనే వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద మాత్రమే కాకుండా, బోర్డర్ గ్రామాల ద్వారా అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు చెక్‌పోస్టుల పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, విధుల్లో ఉన్న పోలీస్, రెవెన్యూ సిబ్బందిని తరచూ తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లా ప్రజలు కూడా సహకరించి, అనుమానాస్పద వాహనాలు లేదా అక్రమ వరి రవాణా గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మిరుదొడ్డి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం



దుబ్బాక వుదయం (ఏప్రిల్ 24) :సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లక్ష్మీనగర్ గ్రామం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన అంబటి వెంకటేష్ గౌడ్(26) ధర్మారం గ్రామం నుంచి మిరుదొడ్డి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లక్ష్మీనగర్ సమీపంలో బైక్ అదుపుతప్పింది. వేగంగా వెళ్తున్న బైక్ రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొని చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటేష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న మిరుదొడ్డి ఎస్సై సమత మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సమత తెలిపారు. యువకుడి మృతితో ఎన్సాన్‌పల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

# అదనపు ఎస్పీ చైతన్యరెడ్డికి ఘన వీడ్కోలు

## - ఏఎస్పీ సేవలు జిల్లా పోలీస్ శాఖకు ఆదర్శప్రాయం - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పదోన్నతిపై సంగారెడ్డి జిల్లాకు బదిలీ అయిన అదనపు ఎస్పీ బి. చైతన్య రెడ్డికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆమెకు సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బి. చైతన్య రెడ్డి కామారెడ్డి సబ్ డివిజన్‌లో పని చేసిన కాలంలో విధి నిర్వహణలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా "కిడ్స్ విత్ ఖాకీ", "సేఫ్ కామారెడ్డి" వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పోలీస్ వ్యవస్థను ప్రజలకు, చిన్నారులకు మరింత చేరువ చేయడంలో ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నేర నియంత్రణలో భాగంగా విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడంలో ఆమె పోషించిన పాత్ర ఎంతో కీలకమని ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో కురిసిన భారీ వర్షాల సమయంలో గురు రాఘవేంద్ర కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నప్పుడు, ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్న అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో చైతన్యరెడ్డి ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, స్వయంగా జెసిబి ద్వారా వరద ఉధృతిలోకి వెళ్లి బాధితులను సురక్షితంగా రక్షించిన ఘటన ఆమెలోని అంకితభావాన్ని, సాహసాన్ని చాటిచెప్పాయని పేర్కొన్నారు. షీ టీమ్స్ ద్వారా మహిళా రక్షణకు పెద్దపీట వేయడమే కాకుండా, కేసుల దర్యాప్తులో అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడంలో ఆమె ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సహచర అధికారుల అభినందనల మధ్య ఎంతో భావోద్వేగంగా జరిగిన ఈ కార్యక్రమంలో, జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఆమెను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పదోన్నతిపై వెళ్తున్న ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె సేవలు సమాజానికి మరింత మేలు చేకూర్చాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు





**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** కామారెడ్డి జిల్లా గాంధారి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్తాఫ్ హుస్సేన్ కుటుంబాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అల్తాఫ్ హుస్సేన్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. ఆయన లాంటి నిబద్ధత కలిగిన నాయకులు అరుదుగా ఉంటారు. వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. నేను వ్యక్తిగతంగా కూడా మీకు తోడుగా ఉంటానని చెప్పారు. మీ కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా నేను అందుబాటులో ఉంటాను. ధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ తన వంతుగా రూ.50,000/ ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు షబ్బీర్ అలీ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మేడే సందర్భాన్ని పురస్కరించుకొని

# వివిధ శాఖల అధికారులతో సమీక్ష

## - జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో మేడే సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజా గౌడ్ సమన్వయ సమావేశం ను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మే డే సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఉన్నత ప్రమాణాలు పాటించిన కార్మిక సంక్షేమాన్ని పాటించే ఫ్యాక్టరీలను అలాగే వివిధ శాఖలో పని చేసే కార్మికులను గుర్తించాలని జిల్లా లేబర్ ఆఫీసర్ డిఆర్డిఓ డిపిఓ ఇతర జిల్లా అధికారులను సూచించారు ఎంపిక చేసిన వారిని మేడే సందర్భంగా ఘనంగా సన్మానించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ డిపిఓ జిల్లా లేబర్ ఆఫీసర్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ఐటిఐ ప్రిన్సిపల్ ఏటిసి ప్రిన్సిపల్ ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు



## జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా కర్నె సంతోష్ ఎంపిక



**ధర్మపురి,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి):** జగిత్యాల జిల్లా మీడియా అక్రిడి టేషన్ కమిటీలో మధ్యతరహా పత్రికల ప్రతినిధిగా క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఉమ్మడి కరీంనగర్ బ్యూరో చీఫ్, ధర్మపురి ప్రెస్ క్లబ్ కోశాధికారి కర్నె సంతోష్‌ను ప్రభుత్వం నియమించింది. గతంలో జిల్లా ఈసీ మెంబర్‌గా పనిచేసిన అనుభవం ఉన్న సంతోష్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యురాలు పవిత్ర ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మధుమహదేవ్, బొడ్డు కిషన్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు ఘనంగా అభినంద నలు తెలిపారు. సంతోష్ నియామకానికి సహకరించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌లకు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రత్యేక కృత జ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సభ్యులు సురేందర్ కుమార్, సీనియర్ పాత్రికేయులు రామకిష్టయ్య,డిపిఆరో కు వారు ధన్యవాదాలు తెలిపారు.సంతోష్ నియామకం పట్ల పాత్రికేయ మిత్రులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు అందజేశారు.

# పిల్లల భద్రతపై అవగాహన



**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా మండల సమైక్య గ్రూప్ సభ్యులకు శుక్రవారం జిల్లా పోలీస్ షీటీం సభ్యులు స్వప్న, రజనీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి సెలవుల సమయంలో పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలు మొబైల్ ఫోన్ల ద్వారా ఏం చేస్తున్నారో గమనిస్తూ, వారి ఆసక్తులు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకూడదని, ఇది చట్టపరంగా నేరమని వివరించారు. పిల్లల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రొటెక్షన్ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునీరాబాద్ కవిత సభకు నాగిరెడ్డిపేట నుంచి

# భారీగా జాగృతి శ్రేణుల తరలింపు




**నాగిరెడ్డిపేట, వుదయం:** మునీరాబాద్‌లో రేపు జరగనున్న ఎమ్మెల్సీ కవిత భారీ బహిరంగ సభకు నాగిరెడ్డిపేట మండలం నుంచి పెద్ద ఎత్తున జాగృతి శ్రేణులు తరలివెళ్లనున్నట్లు జాగృతి పద్మశాలి అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తెలిపారు. సభ నేపథ్యంలో మునీరాబాద్‌లో రాజకీయ సందడి నెలకొనగా, సభా ప్రాంగణం వద్ద విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఎటు చూసినా స్వాగత తోరణాలు, కటౌట్లు ఆకట్టుకుంటున్నాయని, సుమారు 50 వేల మంది కార్యకర్తల సమక్షంలో కవిత కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొన్నదన్నారు. నాగిరెడ్డిపేట మండలం నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి నాయకులు, కార్యకర్తలు సభకు హాజరుకానున్నట్లు తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే లక్ష్యంతో పార్టీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని, అందుకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ఈ సభ కీలక మలుపు కానుందని అభిప్రాయపడ్డారు.కవిత నాయకత్వంలో కొత్త రాజకీయ ప్రత్యామ్నాయం ఆవిర్భవించబోతున్న ఈ చారిత్రాత్మక సభ విజయవంతం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## జాతీయ సదస్సుకు మంత్రి అడ్లూరి

### నేడు చండీగఢ్ కు పయనం

### 26న చింతన్ శివిర్ లో మంత్రి అడ్లూరి



**ధర్మపురి, (వు దయం ప్రతినిధి):** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం చండీగఢ్‌కు వెళ్లనున్నారు.కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 26న అక్కడ నిర్వహిం చనున్న చింతన్ శివిర్ జాతీయ స్థాయి కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.మంత్రి అడ్లూరి హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరి చండీగఢ్ చే రు కుం టా రు . దే శ వ్యా ప్తం గా వివిధ రాష్ట్రాల సంక్షేమ,న్యాయ శాఖ మంత్రులు హాజరయ్యే ఈ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా అడ్లూరి పాల్గొననున్నారు.ము ఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాలను ఈ వేదికపై మంత్రి వివరించను న్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర రాష్ట్రాలకు తెలియజేయ డంతో పాటు, కేంద్ర ప్రభుత్వ నూతన మార్గదర్శకాలపై ఈ శివిర్‌లో చర్చించనున్నారు. మంత్రి పర్యటన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇప్పటికే చండీగఢ్ అధికారులకు సమాచారం అందించారు. పర్య టన అనంతరం మంత్రి ఈనెల 28న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

**శంకరపట్నం, వుదయం :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూ నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వాహనాల మంజూరి కోసం, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి, ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేసి ఎంపికైన లబ్ధిదారులకు సమాచారం అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని భాగ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి వెంకట్, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళీమాత ఆలయ గోశాలకు పశుగ్రాసం అందించి గోసేవలో తరించండి



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** ధర్మపురి పట్టణంలోని శ్రీ కాళీ మాత ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న గోశాలలోని గోవుల సంరక్షణకు దాతలు ముందుకు రావాలని ఆలయ పూజారి, గోశాల నిర్వాహకులు సంజీవ్ స్వామి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయా నికి అనుబంధంగా ఉన్న గోశాల లో అనేక గోవులు సంరక్షించబ డుతున్నాయని, వాటికి నిరంతరం పశుగ్రాసం అవసరమ ని పేర్కొన్నారు.గోసేవ చేయడం వల్ల కోటి పాపాలు హరిస్తాయని, పుణ్యఫలం దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. భక్తులు,అన్నదాతలు, దాతలు తమ శక్తి మేరకు పశుగ్రాసాన్ని విరాళంగా అందించి గోసేవలో భాగస్వాములు కావాల ని విజ్ఞప్తి చేశారు.పశుగ్రాసం అందించాలనుకునే దాతలు ధర్మపురి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కాళీ మాత ఆలయంలో నేరుగా సంప్రదిం చవచ్చు లేదా 9491018927 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆయన సూచించారు.

## మీడియా అక్రిడిటేషన్

# కమిటీ సభ్యులతో సమావేశం

## - జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్





**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో శుక్రవారం నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని 252 జిఓ ననుసరించి నియమ నిబంధనలు పాటించాలన్నారు మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు అంతకుముందు కమిటీ సభ్యులు చీటీ శ్రీనివాసరావు పిఎస్ రంగారావు అక్రిడియేషన్ ప్రక్రియ గురించి తమ అనుభవాలను పంచుకొని ఈ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా సాగే విధంగా పలు సూచనలు చేశారు అనంతరం కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు ఈ సమావేశంలో డిపిఆర్ఓ నరేష్ డిఎంఎసి కమిటీ సభ్యులు చీటీ శ్రీనివాసరావు గంగుల రాంగోపాల్ ద్యావర సంజీవరాజు పిఎస్ రంగారావు అబ్దుల్ ముజాహిద్ ఆదిల్ కర్నే సంతోష్ బి సదాశివకుమార్ దొమ్మటి అంజు గౌడ్ వి ప్రవీణ్ కుమార్ ఎస్ వేణుగోపాల్ కల్పన విష్ణు డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి పనులపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** పూర్వపు నిజామాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, గృహనిర్మాణ పురోగతి, రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ, సమాచార, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలసమస్యలపైసమీక్ష సమావేశం 27.04.2026 ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని టీజీఎస్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం సంబంధిత అధికారులతో మినీ సమావేశం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ళు, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై ఆరా తీసి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ విక్టర్, రెవెన్యూ, హౌసింగ్, అధికారులు పాల్గొన్నారు.